ప్రజాశక్తి

శుక్రవారం 29 సెప్టెంబర్ 2023 8 పేజీలు



గుంటూరు



పల్నాడు



4,5 లో

తాడేపల్లిలో మాట్లాడుతున్న కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి

గుర్రం జాషువాకు ఘన నివాళులు



8 లో

భగత్‌సింగ్ జయంతి సందర్భంగా నరసరావుపేటలో రక్తదానం చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు

భగత్‌సింగ్ ఆశయ సాధనకు పునరంకితం కావాలి

జ్వరాల విజృంభణ



పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం చిన్న అగ్రహారంలో నివాసాలమధ్య మురుగునీరు

- సిఎం జగన్, వైద్యారోగ్య మంత్రికీ తప్పని వైరల్
- కొనసాగుతున్న డెంగీ తీవ్రత

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో సీజనల్ వ్యాధుల తీవ్రత కొనసాగుతోంది. జిల్లాలో నివసిస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డితోపాటు వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజని కూడా జ్వరాల బారిన పడ్డారు. సిఎం జగన్ జ్వరంతోనే అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. బుధవారం సాయంత్రం శాసనమండలిలో వైద్య ఆరోగ్యశాఖపై లఘు చర్చకు జ్వరం కారణంగా మంత్రి రజని హాజరు కాలేకపోయారు.

రెండు జిల్లాల పరిధిలో వేలాది మంది ప్రజలు జ్వరాల బారినపడుతున్నారు. ఇందుకు ప్రధాన కారణం వాతావరణంలో వచ్చిన మార్పుగా అధికారులు చెబుతున్నారు. గత నెలరోజుల్లో భారీగా వర్షాలు కురవడంతో పాటు దోమల తీవ్రత బాగా పెరిగింది. అంతేగాక మలేరియా, టైఫాయిడ్, విష జ్వరాలు, డెంగీ కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి. నాలుగు నెలలుగా డెంగీ జ్వరాల పెరుగుదల కొనసాగుతోంది. డెంగీతో మరణాలు లేవని అధికారులు చెబుతున్నా దోమల బెడత నివారణకు ఫాగింగ్ వంటి ముఖ్యమైన చర్యలు నామమాత్రంగానైనా లేవు.

నాలుగు నెలలకాలంలో రెండు జిల్లాల పరిధిలో ఇప్పటి వరకు డెంగీ కేసులు 140 వరకు నమోదయ్యాయి. అనధికారికంగా ఇంకా పెద్ద సంఖ్యలో ప్రైవేటు ఆస్పత్రుల్లో డెంగీ జ్వర పీడితులు చికిత్స పొందుతున్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో డెంగీ జ్వరాల చికిత్సలకు రూ.లక్ష నుంచి లక్షన్నర వరకు వసూలు చేస్తున్నారు. ప్లేటలెట్స్

▶ 2లో



పిడుగురాళ్లలో ప్రదర్శన నిర్వహిస్తున్న యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు

జిపిఎస్ రద్దయ్యే వరకూ పోరాటం

- ప్రమాదకరమైన సంస్కరణలను అమలు చేస్తున్న ప్రభుత్వం
- విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయ హక్కుల కోసం ఉద్యమాలు
- రాష్ట్రజాతా పర్యటనలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు
- పల్నాడు జిల్లాలో ఘన స్వాగతం, భారీగా బైక్ ర్యాలీలు

ప్రజాశక్తి - పల్నాడుజిల్లా, వినుకొండ, పిడుగురాళ్ల

ప్రమాదకరమైన విద్యారంగ సంస్కరణలను ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా, ఏకపక్షంగా రుద్దుతోందని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్రంలో 14 వేల పైగా ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయని, వీటిల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎలా సాధ్యమో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ స్వర్ణోత్సవాల సందర్భంగా చేపట్టిన ప్రచార జాతా గురువారం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట, వినుకొండ, పిడుగురాళ్ల పట్టణాల్లో పర్యటించింది. జాతాకు ఉపాధ్యాయులు భారీగా హాజరై బైక్‌ర్యాలీతో ఘనస్వాగతం పలికారు. నరసరావుపేటలో జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్ అధ్యక్షతన సభ నిర్వహించగా ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యారంగ వికాసం, ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా చెన్నుపాటి వారసత్వాన్ని యుటిఎఫ్ పుణికిపుచ్చుకుందని చెప్పారు. సామాజిక స్పృహతో పని చేస్తున్న యుటిఎఫ్ అప్పారి వెంకటస్వామి, రామిరెడ్డి చూపిన బాటలో నిరంతరం ప్రయాణం చేస్తుందని అన్నారు. 50 ఏళ్లుగా ఉపాధ్యాయ ఉద్యమం సాధించిన విజయాలను నేటి పాలకులు హరిస్తున్నారని మండిపడ్డారు. హక్కులను, ప్రభుత్వ విద్యారంగాన్ని, పెన్షన్‌ను కాపాడుకోవడమే ప్రధాన లక్ష్యంగా యుటిఎఫ్ భవిష్యత్తులో పనిచేస్తుందన్నారు. స్వర్ణోత్సవాల ప్రచార జాత ముగింపు సందర్భంగా ఒకటో తేదీన విజయవాడ సిద్ధార్థ కళాశాలలో నిర్వహించే సభకు ఉపాధ్యాయులు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.ప్రేమ్‌కుమార్, జి.విజయసారధి మాట్లాడుతూ ఒపిఎస్ కోసం ఐక్య పోరాటాలకు సిద్ధమవుతామని

▶ 2లో

కొండవీడు కోటలో జవహర్‌రెడ్డి నడక

ప్రజాశక్తి - యడ్లపాడు



మండలంలోని కొండవీడు కోటను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి గురువారం సందర్శించారు. ఉదయం ఏడు గంటలకు కొండవీటి నగరవనంలో మార్నింగ్ వాక్ చేసిన ఆయన కోటలోని పలు ప్రాంతాలను సందర్శించి మొక్కలు నాటారు. కోట విశేషాలను మ్యాప్‌ద్వారా కొండవీడు కోట అభివృద్ధి కమిటీ కన్వీనర్ కె.శివారెడ్డి వివరించారు. ఆయనవెంట రాష్ట్ర అటవీ దళపతి వై.మధుసూదన్‌రెడ్డి, గుంటూరు, పల్నాడు జిల్లా కలెక్టర్లు ఎం.వేణుగోపాల్‌రెడ్డి, ఎల్.శివశంకర్, పల్నాడు జెసి ఎ.శ్యాంప్రసాద్, పల్నాడు ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శ్రీనివాసరెడ్డి, డిఎఫ్ఒ ఎన్.రామచంద్రరావు ఉన్నారు.



గురువారం సాయంత్రం తాడేపల్లి ప్రాంతంలో గంటపాటు వర్షం ఏకధాటిగా కురిసింది. దీంతో పొలాల్లో నీరు చేరి పలు తోలు ముంపుబారిన పడ్డాయి. కుంచనపల్లిలో ఆకుమడులు మునిగిపోగా, పసుపు తోటల్లోకి భారీగా నీరు చేరింది. గుండిమెడలోని పూలతోటల్లో భారీగా నీరు నిలిచింది



ఇకపై నడవాలన్నా ఫీజు ఇవ్వాల్సిందే!

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి ఎయిమ్స్ వెంబడి గల ఎకో పార్క్ సందర్శన, వాకింగ్, ట్రెక్కింగ్ వంటివి ఇప్పటివరకు రుసుమేమీ లేకుండానే చేసుకునే వారు. కొండల మధ్య, కాలుష్య రహిత వాతావరణంలో కోకిల రాగాల నడుమ సాగే ప్రయాణానికి, పర్యటనకు ఇకపై ఫీజులు చెల్లించాల్సిందే. ఈ పార్కులో పొందే సదుపాయాలకు నిర్ణీత ఛార్జీలను అటవీ శాఖాధికార్లు నిర్ణయించారు. ఇవి దసరా నుండి అమల్లోకి వస్తాయని అధి కారులు చెబుతున్నారు. ఈవెంట్ నిర్వహించుకునే వారికి సైతం ఓపెన్ హాల్ సదుపాయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది.



గాయపడ్డ వైసిపి కార్యకర్తకు ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలంలోని తుంగపాడు సమీపంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన డ్యాన్సర్ అశ్విని మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన నరసరావుపేటలోని వరవకట్ట చెందిన వైసిపి కార్యకర్త షేక్ మున్నా మహాత్మా గాంధీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. మున్నాను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్ కారసానిని అడిగి తెలుసుకున్నారు. మున్నా చికిత్స నిమిత్తం రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అతని కుటుంబ సభ్యులకు అందజేశారు.

జ్వరాల విజృంభణ

(మొదటి పేజీ తరువాయి)

తగ్గిపోయాయని అధిక సంఖ్యలో సొమ్ము వసూలు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాల్లోనే డెంగీ కేసులు ఎక్కువగా పెరుగుతున్నాయి. వివిధ మండలాల పరిధిలో దాదాపు 100 గ్రామాల్లో ఈ కేసుల తీవ్రత ఎక్కువగా ఉంటోంది. మరోవైపు డెంగీతోపాటు ఇతర జ్వరాలు కూడా ఎక్కువగా నమోదు అవుతున్నాయి. వైరల్ జ్వరాలు కనీసం మూడురోజుల వరకు ఉంటున్నాయి.

ఇటీవల కాలంలో జ్వరాలు వస్తే బాగా నీరసం, నిస్సత్తువ ఎక్కువగా ఉంటుందని పలువురు జ్వరపీడితులు వాపోతున్నారు. టైఫాయిడ్ జ్వరాల కేసులు భారీగా పెరిగాయి. కొన్ని రోజులుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా సీజనల్ జ్వరాలతో వచ్చే వారి సంఖ్య బాగా పెరిగిందని వైద్యులు చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారానేరుగా వైద్యుడు, సిబ్బంది 104 వాహనంలో క్షేత్రస్థాయికి వెళ్లడం వల్ల జ్వరాలు వచ్చిన వారికి గ్రామాల్లోనే స్థానికంగా వైద్య సేవలు అందుతున్నాయి. గ్రామాల్లో భారీ వర్షాలతో పారిశుధ్యం అధ్వానంగా మారుతోంది. గుంటూరు నగరంతోపాటు పట్టణ ప్రాంతాల్లో కూడా పారిశుధ్యం లోపం వల్ల కూడా దోమల బెడద విపరీతంగా పెరిగింది. డ్రెయిన్లు సరిగాలేక వర్షాలకు మురుగునీరు రోడ్లపైకి ఏరులై పారుతోంది. రోడ్లు అధ్వానంగా మారడంతో గుంతలలోకి వర్షపు నీరు చేరి దోమలకు కాసారాలుగా మారుతున్నాయి. గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్య మెరుగుదలకు దోమల బెడద నివారణకు తక్షణం చేపట్టాల్సిన అవసరం ఉంది.

మహిళల ఆర్థికాభివృద్ధికి చేయూత

కుట్టు శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన ఎంబివికె ట్రస్టు చైర్మన్ పి.మధు

ప్రజాశక్తి-తాడేపల్లి

మహిళల ఆర్థికాభివృద్ధికి మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె) పని చేస్తుందని ఎంబివికె ట్రస్టు చైర్మన్ పి.మధు అన్నారు. తాడేపల్లి పట్టణంలోని మేకా అమరారెడ్డి భవన్‌లో కొనసాగుతున్న కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఆయన గురువారం సందర్శించారు. శిక్షణలో ఉన్న మహిళలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. శిక్షణిస్తున్న శిక్షకురాలికి కొన్ని సూచనలు చేశారు. అనంతరం మధు మాట్లాడుతూ మహిళలంతా పట్టుదలగా కుట్టుశిక్షణ నేర్చుకోవాలన్నారు. అన్ని మెళకువలు తెలుసుకుని బాగా రాణించాలని, కుటుంబాలు ఆర్థిక అవసరాలు తీర్చుకునేందుకు చేదోడు వాదోడుగా ఉండాలని ఆకాంక్షించారు. మహిళల అభ్యున్నతి కోసం ఎంబివికె పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. విజ్ఞాన కేంద్రాల రాష్ట్ర కన్వీనర్ పి.మురళీకృష్ణ మాట్లాడుతూ తాడేపల్లిలో జరుగుతున్న కుట్టు శిక్షణ బాగుందని, వెంటనే రెండో బ్యాచ్‌కు కూడా శిక్షణ మొదలుపెడతామని చెప్పారు. ఎంబివికె బాధ్యులు పి.విజయ మాట్లాడుతూ విజయవాడ నగరంలో కుట్టు నేర్చుకుని మహిళలు పెద్దఎత్తున ఉపాధి పొందుతున్నారని, నెలకు రూ.5-10 వేల వరకు సంపాదిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం కోశాధికారి జి.సుబ్బారెడ్డి, ట్రైనర్ నాగూర్‌బి పాల్గొన్నారు.



శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడుతున్న మధు



పిడుగురాళ్ల పట్టణంలో డ్రమ్స్ వాయిస్తున్న యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, తదితరులు

జిపిఎస్ రద్దయ్యే వరకూ పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ప్రాథమిక పాఠశాలల విలీనాన్ని ఆపాలని కోరారు. వినుకొండలో భారీ బైక్ ర్యాలీ అనంతరం యుటిఎఫ్ కార్యాలయంలో సభ నిర్వహించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నో త్యాగాలతో మహనీయులు నిర్మించిన యుటిఎఫ్ ఉపాధ్యాయ సమస్యలపై పోరాడ్డంలో అగ్రగామిగా ఉందన్నారు. జిపిఎస్ బిల్లును అసెంబ్లీలో ఆమోదించడం ఉపాధ్యాయ, ఉద్యోగ లోకానికి చీకటి రోజన్నారు. జిపిఎస్‌ను ఉపసంహరించుకునే వరకూ ఐక్య ఉద్యమాలను నిర్మిస్తామని స్పష్టం చేశారు. ఉపాధ్యాయ నియామకాలను చేపట్టకుండా ఉపాధ్యాయులపై పని భారాన్ని పెంచడాన్ని ఖండించారు.

పిడుగురాళ్లలోని జానపాడు రోడ్డు నుండి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ మీదుగా యుటిఎఫ్ కార్యాలయానికి చేరింది. ఈ సందర్భంగా జెండాను సీనియర్ నాయకులు ఎం.నాగయ్య ఆవిష్కరించారు. ఎన్.వెంకటేశ్వర్లు మాట్లడుతూ నేడు ఉపాధ్యాయులు పొందుతున్న టిఎలు, డిఎలు, పిఆర్‌సి, ఎరియర్స్ తదితర సదుపాయాలు మహనీయుల పోరాటం, త్యాగాల ఫలితాలేనని చెప్పారు. నూతన విద్యావిధానం పేరుతో మతతత్వాన్ని సిలబస్‌లోకి చేరస్తున్నారని, నూతన విధానం పేద విద్యార్థులను చదువుకు దూరం చేస్తుందని చెప్పారు. ఈ విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం దారుణమన్నారు. విద్యారంగం బలోపేతానికి బడ్జెట్‌లో 30శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులను స్వేచ్ఛగా పాఠాలు చెప్పనీయకుండా మరుగుదొడ్ల ఫొటోలు పెట్టాలంటూ, మధ్యాహ్న భోజన రికార్డులు నమోదు చేయాలంటూ బోధనేతర పనులు చేయిస్తున్నారని విమర్శించారు. ఒకటో తేదీన విజయవాడ సిదార్ధ కళాశాలలో యుటిఎఫ్ స్వర్ణోత్సవం నిర్వహిస్తామని, ఉపాధ్యాయులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు మాట్లడుతూ హక్కులు కోసం మనం కలిసి కట్టుగా పోరాడలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి, కోశాధికారి జెసిడి నాయక్, జిల్లా సహాధ్యక్షులు, ఎం.మోహన్‌రావు, భాగేశ్వరిదేవి, నాయకులు జి.సుధాకర్‌రెడ్డి, ఎన్.సుందరరావు, టి.వెంకటేశ్వర్లు, కె.ఉషా శౌరిరాణి, వై.శ్రీనివాసరావు, పి.యోనా, కె.వెంకటేశ్వరరావు, ఓ.కోటేశ్వరరావు, జి.శ్రీనివాసరావు, ఎం.రామాంజనేయులు, రాజశేఖర్. ఎం.రవిబాబు, అజయ్ కుమార్, ఎం.పోలయ్య, జి.నాగరాజు, బి. కొండయ్య మాస్టారు, ఎ.నాగేశ్వరావు, జి.నాగేంద్రుడు, ఈ. వెంకట్‌రెడ్డి, బి.ప్రభాకర్, పి. రమేష్‌బాబు, సిహెచ్.తిరుపతిరెడ్డి, జి.రామారావు, బి.భీమ్లా, రవికుమార్, బి.భాస్కర్‌రావు, సిహెచ్.మల్లికార్జున, గోపరాజు, వెంకటరెడ్డి, జెవి.నారాయణ, జమాల్, ఎంవి సాంబశివరావు, డి.శ్రీనివాసరావు, షేక్ పిరోజ్‌బాష పాల్గొన్నారు.



వినుకొండ సభలో ఐక్యతా అభివాదం చేస్తున్న నాయకులు

విజయవాడ రైల్వే స్టేషన్‌లో రైలు దిగుతూ ఉద్యోగి దుర్మరణం

ప్రజాశక్తి-మంగళగిరిరూరల్

మంగళగిరి మండలం నవులూరుకి చెందిన వాణిజ్య పన్నుల శాఖలో జూనియర్ అసిస్టెంట్ పనిచేస్తున్న రుద్రు ఫణి కుమార్ (30) తిరు పతిలో విధులు నిర్వర్తిస్తు న్నారు. గురువారం ఉద యం విజయవాడ రైల్వే స్టేషన్ లో ధర్మ వరం ఎక్స్ ప్రెస్ రైలు దిగుతుండగా జారిపడి ఫణి కుమార్ మృతి చెందారు. విజయవాడలో పోస్టుమార్టం నిర్వహించారు. ఆనంతరం నవులూరులోని అతని నివాసానికి మృతదేహాన్ని తరలించారు. ఫణికుమారు మృతిపై జాయింట్ కమిషనర్ మధుబాబు, సహాయ కమిషనర్ శ్రీధర్, వాణిజ్య పన్నుల శాఖ ది సిటి ఎన్‌జిఒస్ అసోసియేషన్ గుంటూరు I అండ్ II ఉద్యోగ సంఘ నాయకులు, ఉద్యోగులు సంతాపం తెలిపారు. అతని కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.



రుద్రు ఫణి కుమార్

యువకులపై దాడి నగదు, సెల్‌ఫోన్ చోరీ

ప్రజాశక్తి-గుంటూరు సిటీ

రోడ్డుపై వెళ్తున్న వారిపై దారికాచి దాడి చేసి వారి వద్దనున్న డబ్బులతో పాటు సెల్‌ఫోన్ లాక్కొన సంఘటన కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్వర్ణభారతినగర్‌కు చెందిన యువకులు తమకూర చంటి, సంతోష్ వినాయక నిమజ్జనం కోసం పువ్వులు తీసుకొచ్చేందుక ద్విచక్ర వాహనంపై బస్టాండ్‌కు వెళ్లి, తిరిగి ఇంటికి వస్తున్నారు. రామిరెడ్డి తోట 3వ లైన్, రైల్వే ట్రాక్ ప్రక్కన రోడ్‌లో గురువారం మధ్యాహ్న సమయంలో దారి కాచిన రామిరెడ్డి తోటకు చెందిన కుక్కముడి ఆబేలుతో పాటు అతని స్నేహితుడు గన్నపూడి అనిల్‌లు ద్విచక్ర వాహనాన్ని అపి విచక్షణారహితంగా దాడి చేశారు. అంతటితో ఆగకుండా యువకుల వద్ద ఉన్న ఫోన్‌తో పాటు రూ.1000 నగదుతో పరారయ్యారు. దీంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన కొత్తపేట పోలీసులు విచారణ జరిపారు. గుంటూరు రైల్వే స్టేషన్ పక్కన గల సాయిబాబా గుడి వద్ద అపహరించిన సెల్‌ఫోన్‌ను అమ్మేందుకు ఆబేలు,అనిల్ యత్ని స్తుండగా పోలీ సులు పట్టుకున్నారు. నిందితులు నేరం అంగీకరించడంతో సదరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు కొత్తపేట సీఐ షేక్ అన్వర్ బాషా తెలిపారు.

భగత్‌సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి, పెదనందిపాడు

భగత్ సింగ్ 116వ జయంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక శ్రీ నారాయణ స్కూల్ విద్యార్థులతో కలిసి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్ఎ ఫ్ఐ మండల కార్యదర్శి యశ్వంత్ మాట్లాడుతూ భగత సింగ్ ని స్ఫూర్తిగా తీసుకుని విద్యారంగ సమస్యలపై పోరాటం చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పెదనందిపాడు మండల అధ్యక్షుడు అర్జున్, నాయకులు రాజేష్, అమర్ తదితరులు పాల్గొన్నారు.



భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఆరోగ్య సురక్షపై ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - తెనాలి



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై ఇంటింటి ప్రచారం కొనసాగుతోంది. పట్టణంలోని వివిధ సచివాలయాల పరిధిలోని ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి హిమోగ్లోబిన్, బిపి, షుగర్ టెస్టులను నిర్వహించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తిస్తున్నారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసిన వివరాల ప్రకారం వచ్చే నెల ఐదు నుంచి ప్రారంభం కానున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో నిర్దేశించిన ప్రత్యేక వైద్య శిబిరాల్లో వైద్య నిపుణులతో పరీక్షలు, చికిత్స, ఉచిత మందులు పంపిణీ ఉంటుందని రోగులకు వివరిస్తున్నారు. కార్యక్రమంలో ముత్తింశెట్టిపాలెం, బాలాజీరావుపేట, చినరావూరు, చెంచుపేట సచివాలయాల ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

రజకులకు ప్రాధాన్యమిచ్చాం : అప్పిరెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజకీయంగా బీసీలను ప్రత్యేకించి రజకులను బలోపేతం చేసిన ఘనత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వ్యాఖ్యానించారు. ఇటు పార్టీ పదవులు, అటు నామినేటెడ్ పోస్టులలో అత్యధిక ప్రాధాన్యత కల్పించడం ద్వారా సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో వారికి అగ్రతాంబూలం ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

అమరావతి రోడ్డులోని అన్నదాన సత్రంలో గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్‌గా నియమితులైన నూతలపాటి వెంకటేశ్వరరావు అభినందన సభ జరిగింది. అన్నదానసత్రం ఛైర్మన్ పోకల వసంత్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఎమ్మెల్యే మద్దాళి గిరితో కలిసి పాల్గొన్న ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్‌గా నియమితులైన నూతలపాటి వెంకటేశ్వరరావును ఘనంగా సత్కరించారు.

గత నాలుగేళ్ళలోఅన్ని పదవుల్లో రజకులకు ప్రాధాన్యత ఇచ్చినట్టు తెలిపారు. సభానంతరం నాట్యకళామండలి కళాకారులు ప్రదర్శించిన శ్రీ కృష్ణ రాయభారం నాటకంలోని పడక సీను ఆహూతులను అలరించింది. ఈ కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్లు బందా రవీంద్రనాథ్, సైదా, జీపీ పోకల వెంకటేశ్వర్లు, రాచకొండ జాన్‌బాబు, జిల్లా నాటక పరిషత్ ఛైర్మన్ సాంబశివరావు, డాక్టర్ ఆలా వెంకటేశ్వరరావు, గనిక జాన్సీ, రబ్బానీ తదితరులు పాల్గొన్నారు.

స్థలం వివాదంలో అన్నపై తమ్ముడు దాడి

ప్రజాశక్తి-గుంటూరు సిటీ



తమ్ముడు చేతిలో హత్యా యత్నానికి గురైన చికిత్స తీసు కుంటున్న సంఘటన జిజిహెచ్ లో గురువారం చోటు చేసుకుంది. రేపల్లె దగ్గరలోని నగరం మండలం ఈదురుపల్లి కి చెందిన చింతల లక్ష్మణస్వామి మధ్యాహ్నం కుర్చీలో కూర్చొని ఉండగా, అతని తమ్ముడు చింతల ప్రసాద్ వేట కత్తితో దాడి చేసి భుజాన్ని, చేతిని నరికాడని, పది సెంట్ల స్థల విషయమై వారికి గొడవలు జరుగుతున్నట్లు బంధువు శ్రీనివాస్ తెలిపాడు. లక్ష్మణ స్వామిని రేపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు మెరుగైన చికిత్స కోసం గుంటూరు తీసుకువెళ్లాలని చెప్పడంతో జిజిహెచ్ తీసుకు వచ్చినట్లు చెప్పాడు.



కె.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

పట్టణంలోని రైలుపేట, వివేకానంద సెంటర్ వద్ద ఉన్న కృష్ణవేణి వాటర్ ప్లాంట్ అధినేత ఎం.నాగరాజు కుమారుడు నాగ వెంకట పవన్ సాయి పుట్టినరోజు సందర్భంగా కె.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం నిడుబ్రోలు రైల్వే స్టేషన్లో అనాధలకు వృద్ధులకు అన్నదానం, నగదు సాయం చేశారు. కార్యక్రమంలో మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు టి.ఉమాశంకర్, హెల్పింగ్ హాండ్స్ సభ్యులు పవన్ కుమార్, కెవిఆర్ ట్రస్ట్ సభ్యులు కె.శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.



గుంటూరులో

వైసిపికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు : టిడిపి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

అర్ధరాత్రి అరెస్టులు తప్ప ముఖ్య మంత్రి జగన్ రాష్ట్రానికి చేసిందేమీ లేదని, ఆయన ప్రభుత్వానికి ఎక్స్‌పైరీ డేట్ దగ్గర పడిందని మాజీమంత్రి, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చిలకలూరిపేటలో టిడిపి రిలే నిరాహార దీక్షలు గురువారానికి 16వ రోజుకి చేరాయి. నాదెండ్ల మండల టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి దీక్షలో ఆయన కూర్చున్నారు. ఈ దీక్ష లకు న్యాయవాదులు, వివిధ వర్గాల ప్రజలు సంఘీభావం తెలిపారు. నాయకులతో కలిసి నల్ల బెలూన్లు ఎగురవేసి ప్రత్తిపాటి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ వ్యవస్థలను ప్రభావితం చేసి దొంగ కేసులు పెట్టడం, అర్ధరాత్రి అరెస్టులు చేయడం తప్ప నైపుణ్యాభివృద్ధి కేసులో నగదు ఎక్కడికైనా బదిలీ అయినట్లు ఇప్పటికీ కూడా చూపించలేక పోయారని అన్నారు.



చిలకలూరిపేటలో నిరాహార దీక్షలో మాట్లాడుతున్న ప్రత్తిపాటి పుల్లారావు

ప్రజాశక్తి-తెనాలి

స్కిల్ డెవప్‌మెంట్ కేసులో చంద్రబాబును అక్రమంగా ఇరికించిన జగన్ శునకానందం పొందుతున్నారని, ఈ వైఖరికి ప్రజలు గుణపాఠం చెప్పేరోజు త్వరలోనే ఉందని టిడిపి పొలిట్‌బ్యూర్ సభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా స్థానిక స్వరాజ్ టాకీస్ ఆవరణలో చేపట్టిన దీక్షను ఆనందబాబుతో పాటు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గురువారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఆనంద బాబు మాట్లాడుతూ లోకేష్‌పై ఇన్నర్ రింగ్‌రోడ్ కేసులో ఇరికించి ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. యువగళం పేరుతో లోకేష్, మరోవైపు చంద్రబాబు ప్రజల్లో ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్నందుకే కేసుల్లో ఇరికించారన్నారు. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబు, లోకేష్‌లను కేసుల్లో ఇరికించినంత మాత్రాన టిడిపి క్యాడర్‌లో బెదరిపోదని, ఇలాంటివి టిడిపికి కొత్తమీ కాదని అన్నారు. మండలంలోని అంగలకుదురులో మహిళలు చేతులకు బేడీలతో నిరసన తెలిపారు. చంద్రబాబనాయుడు అరెస్ట్‌కు నిరసనగా, ఆయన అరెస్ట్‌ను ఖండిస్తూ 'నేను సైతం బాబు కోసం' సంతకాల సేకరణను టిడిపి, జనసేన నాయకులు చేపట్టారు. తెనాలిలోని స్థానిక శివాజి చౌక్, రజకచెరువు కూడలి, వహాబ్ చౌక్, ఆంజనేయ స్వామి గుడి, సాయిబాబా గుడి, ఎన్టీఆర్ విగ్రహం సెంటర్‌లలో సంతకాల సేకరణ జరిగింది. సంతకాలతో పాటు 92612 92612 నెంబరుకు మిస్ కాల్ ద్వారా చంద్రబాబుకు సంఘీభావం తెలపాలని వారు ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు కె.లక్ష్మీశ్రీనివాసరావు, ఇ.వెంకటపూర్ణచంద్, ఎం.కోటేశ్వరారవు, జి.ప్రసాద్, షేక్ బాషా, డాక్టర్ వి.శేషడిరిరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

చంద్రబాబు అరెస్టు నిరసిస్తూ టిడిపి ఆధ్వర్యంలో మంగళగిరిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 15 రోజులు చేరాయి. దీక్షలో టిడిపి ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులోని అమరావతి రోడ్డులో శ్రీరస్తు కన్వేషన్ వద్ద టిడిపి నాయకులు, కార్యకర్తలు, లీగల్ సెల్ న్యాయవాదులు రిలే దీక్షలు నిర్వహించారు. టిడిపి నాయకులు కోవెలమూడి రవీంద్ర, కనకాచారి, సత్యవాణి, న్యాయవాదులు చుక్కపల్లి రమేష్, కట్టా కాళిదాస్ తదితరులు పాల్గొన్నారు. చంద్రబాబును అరెస్టు చేసి మానసికంగా హింసించాలని సిఎం జగన్ లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మొహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో బీసీ విభాగం సారథ్యంలో పాత బస్టాండ్ వద్ద రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. టిడిపి నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్, నాయకులు మన్నవ సుబ్బారావు, గుంటుపల్లి నాగేశ్వరావు, వేములకొండ శ్రీనివాస్, మారాసు మురళి, గుంటి నరసింహారావు, మారం కిషోర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల హక్కులను కాలరాస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నాడనీ తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ కన్నా లక్ష్మీ నారాయణ అన్నారు. మండలంలోని లంకెలకూరపాడులో 'బాబుతో మేము సైతం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో తిరుగుతూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.



తెనాలిలో చేపట్టిన దీక్షలో పాల్గొని సంఘీభావం తెలుపుతున్న మాజీ మంత్రులు రాజేంద్రప్రసాద్, ఆనంద్‌బాబు

జాతీయ స్థాయి మహిళా ఖోఖో పోటీలకు 'కృష్ణవేణి' విద్యార్థిని అలేఖ్య ఎంపిక

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా



ఈ నెల 27న ఖేలో ఇండియాలో భాగంగా కాకినాడ జేఎన్టీయూలో రాష్ట్ర స్థాయి మహిళా కోకో జట్టును ఎంపిక చేయడం జరిగింది. ఉమ్మడి గుంటూరు జిల్లా నుండి అండర్ -18 విభాగంలో తమ కళాశాల విద్యార్థిని బి.అలేఖ్య ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు గురువారం ప్రకటనలో తెలిపారు. అలేఖ్య వచ్చే నెల 6 నుండి 8వ తేదీ వరకు తమిళనాడు రాష్ట్రం క్రిష్ణగిరి జిల్లా లోని సెయింట్ జాన్ గర్ల్స్ హై స్కూల్లో ఖేలో ఇండియా ఉమెన్ లీగ్ సౌత్ జోన్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున అలేఖ్య పాల్గొననున్నట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఈదర ఆది బాబు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ కె.నాసరయ్య, కోచ్ షేక్ మొహమ్మద్ అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో అభినందించారు. జాతీయస్థాయిలో ప్రతిభ చాటి కళాశాలకు పల్నాడు ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.



ప్రశంసాపత్రాలను స్వీకరిస్తున్న వంగపల్లి బ్రహ్మం, కేసనపల్లి సుబ్బారావు

వినుకొండ ఫొటోగ్రాఫర్లకు ప్రతిభా పురస్కార్ అవార్డులు

ప్రజాశక్తి - వినుకొండ

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లోని పర్యాటక ప్రాంతాలు, ఆకర్షణ కలిగిన పురాతన దేవా లయాలు దేశ వ్యాప్తంగా తెలియ జేసే నిమిత్తం ఆంధ్ర ప్రదేశ్ తర పున ఫోటో గ్రఫీ కాంటెస్ట్ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సాం స్కృతిక శాఖ, ఫోటోగ్రఫీ అకా డమీ ఆఫ్ ఇండియా అండ్ ఇంటర్నేషనల్ ఇండియన్ ఫోటో గ్రాఫిక్ కౌన్సిల్ సంయుక్తంగా నిర్వహించిన నిర్వహించిన ఈ కాం టెస్ట్‌లో వినుకొండకు చెందిన ఇద్దరు





ఫోటోగ్రాఫర్లు వంగపల్లి బ్రహ్మం, కేసనపల్లి సుబ్బారావులకు ఉత్తమ ప్రతిభా పురస్కా ర్ అవార్డు లతో పాటు గోల్డ్ మెడల్స్ లభించాయి. విజయవాడ బాలోత్సవ భవన్‌లో బుధవారం నిర్వహించిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో వీరికి అవార్డులను ప్రదానం చేశారు. ప్రకాశం జిల్లా లోని అటవీ ప్రాంతంలో కొన్ని వందల ఏళ్ల నాటి మెట్ల బావి ఫోటోలను బ్రహ్మయ్య తీశారు. సుబ్బారావు తీసిన వినుకొండ కొండపై అఖండ జ్యోతి ఫోటోను కేసనపల్లి సుబ్బారావు తీశారు. ఆయా ఫొటోలకు గాను ఈ అవార్డులు వారిద్దరికి లభిచాయి. అవార్డులను అడిషనల్ క్రియేటివ్ కల్చర్ సెక్రటరీ ఎ.ఇంతియాజ్ అందజేశారు.

నవయుగ కవిచక్రవర్తి గుర్రం జాషువాకు నివాళి

ప్రజాశక్తి - వినుకొండ

తీవ్ర వివక్షకు గురైన గుర్రం జాషువా ఆ వివక్షపైనే పోరాడారని పల్నాడు జిల్లా సిఐటియు అధ్యక్షులు కె హనుమంత రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక జాషువా కళ ప్రాంగణం వద్ద గుర్రం జాషువా 128వ జయంతిని పురస్కరించుకొని సిపిఎం పట్టణ కార్యదర్శి బొంకూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జాషువా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హనుమంతరెడ్డి మాట్లాడుతూ వివక్షను రూపుమాపేందుకు జాషువా అనేక రచనలు చేశారని, అందులో 'గబ్బిలం' బాగా ప్రాచుర్యం పొందిందని అన్నారు. ఆనాడు తీవ్ర వివక్షతకు గురైన జాషువా పంచ కావ్యాలు చదవాలని నిర్ణయించుకుంటే అప్పటి అగ్రవర్ణాలు వాటిని చదవడానికి వీల్లేదంటూ ఆంక్షలు విధిం చారని, ఆయినా పాడుబడ్డ మసీదును కేంద్రంగా చేసుకుని చదివారని గుర్తుచేశారు. జాషువా రచించిన అనేక కావ్యాలు, హరిచంద్ర నాటకం లోని పద్యాలు ఇప్పటి ప్రజల హృదయల్లో ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో కె .శివ రామకృష్ణ, ఆర్ ముని వెంకటేశ్వర్లు, ఎస్‌కె నాసరబి పాల్గొన్నారు. వినుకొండ పట్టణంలోని నరసరావుపేట రోడ్డులోని జాషువా విగ్రహానికి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు జాషువా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో పాల్గొని జాషువా చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ప్రాంత వాసి నవయుగ కవి చక్రవర్తి అయిన గుర్రం జాషువా తన పదునైన కవిత్వం ద్వారా సమాజంలోని దురాచారాలను ప్రశ్నించి ఆలోచింపజేసిన కవి గుర్రం జాషువా అని కొనియాడారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం దోహదపడుతుందని తెలిపారు. వినుకొండలోని జాషువా కళా ప్రాంగణం వద్ద ఆయన విగ్రహానికి పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. **సత్తెనపల్లి రూరల్:** సత్తెనపల్లిలోని రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న జాజాషువా విగ్రహానికి టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ, టిడిపి నేతలు పూలమాల వేసి నివాళులు అర్పించారు.జాషువా తన రచనల ద్వారా సమాజాన్ని జాగతి చేసిన నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా అని ఆయన కొనియాడారు.



వినుకొండలో జాషువా విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పిస్తున్న కె.హనుమంతరెడ్డి తదితరులు

మాచర్ల : స్థానిక కిడ్స్ పాఠశాల ఆవరణలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గుర్రం జాషువా జయంతి వేడుకలు జరిగాయి. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి కిడ్స్ పాఠశాల ప్రిన్సిపాల్ రామక్రిష్ణశాస్త్రి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి ప్రముఖ డాక్టరు కమలహాసన్‌రావు మాట్లాడుతూ ఎన్నో అవమానాలను ఎదుర్కొంటూ విశ్వకవిగా గుర్తింపు పొందిన గుర్రం జాషువా సమాజంలోని కుల, మత ప్రాంతీయ తత్వాలపై తన కవిత్వంతో యుద్ధ చేసి విజయం సాధించారని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు శివప్రసాదు మాట్లాడుతూ గుర్రం జాషువా దళిత కవి కాదని ఆయన ప్రజాకవి అని అన్నారు. జెవివి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జెవికెఎస్ ప్రసాదు మాట్లాడుతూ గుర్రం జాషువా కవిత్వాన్ని గురించి వివరించారు. అనంతరం జెవివి ఉద్దేశాలను తెలిపారు. చెకుముకి టాలెంట్ టెస్టు తదితర గురించి తెలిపారు. జెవివి పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షులు కేశం ఆది నారాయణ మాట్లాడుతూ జాషువాకు జ్ఞానపీఠ్ అవార్డు రాక పోవడం బాధకరమన్నారు.


చిలకలూరిపేట: స్థానిక శాఖా గ్రంథాలయంలో మహాకవి జాషువా సిద్ధాంత భూమిక ఆధ్వర్యంలో చుక్కా విన్సెంట్ పా ల్ అధ్యక్షతన జాఘవా జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భగా ప్రముఖ సాహితీవేత్తలు, శ్రీనాథ సాహిత్య పరిషత్ అధ్యక్షులు స్వర్ణ చిన రామిరెడ్డి (నరసరావుపేట), పుడమి సాహితి సంస్థ వ్యవస్థా పకులు డా. చిలుముల బాల్ రెడ్డి (నల్లగొండ), కవి, గాయకులు డా. పల్లె కిషోర్ కుమార్ (నల్లగొండ), జానపద గాయని కమెర పద్మ (జన గామ, తెలంగాణ), కవి, గాయకుడు ఈపూరి వెంకటరెడ్డి (నరసరావు పేట) రావూరి భరద్వాజ బాలల విజ్ఞాన పీఠం కార్యదర్శి ఎ.గురులింగం (చిలకలూరిపేట), కవి, రచయిత గాయకులు డా.పి. పార్ధ సారథి (ఏలూరు) లకు జాషువా అవార్డు ఇచ్చి ఘనంగా సత్కరించారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతి ప్రదానం చేశారు.



మాచర్లలో కిడ్స్ పాఠశాల ఆవరణలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జయంతి సభ



వినుకొండలో జాషువా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు


జాషువా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షుడు జివి ఆంజనేయులు


సత్తెనపల్లిలో జాషువా విగ్రహానికి నివాళులర్పిస్తున్న కన్నా లక్ష్మీనారాయణ

అసమానతలపై అక్షర యుద్ధం చేసిన యోధుడు

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

అసమానతలు , అస్పృశ్యతలపై అక్షర యుద్ధాన్ని ప్రకటించిన యోధుడు గుర్రం జాషువా అని రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు అన్నారు. స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులోని వున్న జాషువా విగ్రహానికి ఆయన పూల మాలలు వేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వినుకొండ పుర వీధుల్లో నడ యాడిన జాషువా విశ్వనరుడిగా ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్న మహోన్నత అక్షర శిఖరంమ అని కీర్తించారు. అనంతరం నియోజకవర్గ పార్టీ కార్యా లయంలో జాషువా జయంతి ఉత్సవాలను నిర్వ హించారు.


జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

తెలుగు జాతి గర్వించదగ్గ కవి జాషువా

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

తెలుగు జాతి గర్వించదగ్గ కవి గుర్రం జాషువా అని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ , జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. నరసరావుపేట పల్నాడు రోడ్డు లోని జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గుర్రం జాషువాను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ఆయన బాటలో పయనించాలన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్ లు, డైరెక్టర్లు, వార్డు ఇన్‌ఛార్జిలు పాల్గొన్నారు.


జాషువా విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఎమ్మెల్యే తదితరులు

గుర్రం జాషువాకు ఘన నివాళులు











గుంటూరు జిల్లా విలేకర్లు

సాంస్కృతిక కాలుష్యంపై తన కలం ద్వారా ధ్వజమెత్తి విశ్వనరుడిగా పేరుగాంచిన గుర్రం జాషువా స్ఫూర్తితో ముందుకు సాగాలని కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి పిలుపునిచ్చారు. గుర్రం జాషువా 128వ జయంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నివాళులర్పించారు. ఇందులో భాగంగా **తాడేపల్లి**లోని ముగ్గురోడ్డులో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన సభకు డి.విజయబాబు అధ్యక్షత వహించారు. మాల్యాద్రి మాట్లాడుతూ 70 ఏళ్ల క్రితమే సమాజంలో జరుగుతున్న సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా తన కలాన్ని, గళాన్ని పదును పెట్టారన్నారు. కుల దురంహంకారాన్ని ఆనాడే ఎదిరించి నిలబడ్డారని, అనేక ఆటంకాలు, దాడులను సైతం ఎదుర్కొన్నారని తెలిపారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సూర్యారావు మాట్లాడుతూ మూఢనమ్మకాలు, చరిత్ర పట్ల ప్రస్తుతం తప్పుడు ప్రచారం జరుగుతోందని, జాషువా రచనలు అధ్యయనం చేయడం ద్వారా సాంస్కృతిక కాలుష్యాన్ని పారదోలవచ్చని చెప్పారు. పేద, గొప్ప వివిధ రకాల అసమానతలు ఉన్న సమాజాన్ని ఎందుకు సృష్టించారని జాషువా ప్రశ్నించిన తీరు స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో బి.వెంకటేశ్వర్లు, కె.కరుణాకరరావు, బి.దుర్గారావు, డివి భాస్కరరెడ్డి, వై.బర్నబస్, ఎ.శౌరిబ ర్తులం, కె.మేరి, కె.బాబూరావు, క్రీస్తుదాసు పాల్గొన్నారు.

గుర్రం జాషువా సేవా సమితి కార్యాలయంలో నివాళులర్పించగా డి.సామ్యేలు, బుల్లిబాబు, రవి, బాబు, పి.రాము, టి.వెంకటయ్య, ఎం.డాంగే, ఎం.మల్లేశ్వరరావు పాల్గొన్నారు. ఉండవల్లిలోని ప్రజాసంఘాల కార్యాలయంలో సభలో సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం.రవి, రజక వృత్తిదారుల సంఘం నాయకులు ఇ.రామారావు మాట్లాడారు. వి.వెంకటేశ్వరరావు, సిహెచ్ సుందరరావు, పి.రాఘవులు, పి.గాంధీ, టి.శివయ్య, యు.పార్థసారథి రాఘవయ్య, పి.బాబురావు పాల్గొన్నారు. **తాడేపల్లి రూరల్** వడ్డేశ్వరంలో వి.పున్నయ్య అధ్యక్షతన నివాళులర్పించారు. కెవిపిఎస్ గుంటూరు జిల్లా కన్వీనర్ ఎన్.కిషోర్‌బాబు మాట్లాడారు. ఎ.నాగేశ్వరరావు, వి.కోటేశ్వరరావు, ముసలయ్య, దేవదానం, రాముడు పాల్గొన్నారు. **దుగ్గిరాల** మండల కేంద్రంలో విగ్రహానికి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు, మండల కార్యదర్శి జెట్టి బాలరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు ఎన్.యోగేశ్వరరావు, బి.అమ్మిరెడ్డి, ఎ.శ్రీనివాసు పాల్గొన్నారు. **మంగళగిరి** సిపిఎం కార్యాలయంలో జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ఎస్ చెంగయ్య, సీనియర్ నాయకులు జెవి రాఘవులు, పి.బాలకృష్ణ, పట్టణ కార్యదర్శి వై.కమలాకర్, ఎం.బాలాజీ, ఎం.చలపతిరావు, టి.శ్రీరాములు పాల్గొన్నారు. ఎంటిఎంసి కార్యాలయంలో జాషువా చిత్రపటానికి, రాజీవ్ సెంటర్‌లో విగ్రహానికి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి పూలమాలలేశారు. **పెదనందిపాడు**లోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో భగత్‌సింగ్, జాషువా చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. కౌలురైతు సంఘం నాయకులు కె.శివనాగేశ్వరరావు అధ్యక్షతన సభ నిర్వహించగా ఎస్‌టియు నాయకులు జి.మోహనరావు, సిపిఎం మండల కార్యదర్శి డి.రమేష్‌బాబు, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి డి.శ్రీనివాసరావు మాట్లాడారు. ఎ.యశ్వంత్, జె.రామారావు, ఎం.వెంకటేశ్వర్లు, సలీం, ఎం.రమణ, సిహెచ్.చిరంజీవి మాష్టారు పాల్గొన్నారు. **ఫిరంగిపురం** మండలం పొనుగుపాడులోని జెడ్‌పి పాఠశాలలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జయంతి సభ హెచ్ఎం సాంబశివరావు అధ్యక్షతన నిర్వహించారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ పాతూరి సీతారామాంజనేయులు మాట్లాడారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రజానాట్య మండలి నాయకులు మస్తాన్‌వలి మాట్లాడారు. **తెనాలి** పట్టణానికి చెందిన జాషువా విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని జాషువా విగ్రహానికి పూలమాలలేశారు. సమితి అధ్యక్షులు జె.న్యూటన్ మాట్లాడారు. ఎస్.సుకుమార్, పి.రవికుమార్, జి.సుబ్బా రావు, కె.రమేష్, కె.బెన్హార్, డాక్టర్ ఎ.మల్లేశ్వరరావు, ఎ.నాగేశ్వరరావు, శివప్రసాద్ పాల్గొన్నారు. **గుంటూరు** నగరంపాలెంలోని జాషువా విగ్రహానికి మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు, పశ్చిమ ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్, వైసిపి జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్ర గ్రంథాలయాల పరిషత్ చైర్మన్ ఎం.శేషగిరిరావు, అధికారులు, కార్పొరేటర్లు, చైర్మన్లు, డైరెక్టర్లు, దళిత సంఘాల నాయకులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు. అరండల్‌పేటలోని బీమ్ భారత్ కార్యాలయంలో సభ నిర్వహించగా రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ల ప్రకాష్ మాట్లాడారు. ఎ.శ్యామ్, జె.మోహన్, బి.విల్సన్ పాల్గొన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లో సిపిఎం పార్టీ నగర కమిటీ సభ్యుడు షేక్ ఖాశిం షహీద్ అధ్యక్షత సభ నిర్వహించారు. చిత్రపటానికి నాయకులు ఆది నికల్సన్ పూలమాలలేశారు. జాషువా సాహిత్యం, సామాజిక పోరాటాల గురించి ప్రజానాట్య మండలి నాయకులు జి.లూథర్‌పాల్ మాట్లాడారు. ఆంజనేయులు, సత్యనారాయణ, పద్మనాభుడు, మల్లేశ్వరి, ఖాజాబి పాల్గొన్నారు. అరండల్‌పేటలోని అవగాహన కార్యాలయంలో జాషువా జయంతి సభ నిర్వహించారు. బి.అశోక్, కెవికె సుజాత, పి.ఎస్.మూర్తి, మల్లేశ్వరరావు, నారాయణ, వెంకటరమణ, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. బృందావన్ గార్డెన్స్‌లోని తన క్యాంపు జాషువా చిత్రపటానికి ఎమ్మెల్సీ ఎల్.అప్పిరెడ్డి పూలమాలలేసి నివాళులర్పించారు. అర్బన్ బ్యాంకు డైరెక్టర్ బి.రవీంద్ర నాథ్, కార్పొరేటర్లు ఇ.వెంకటకృష్ణ, కె.గురవయ్య, నాయకులు పి.శ్రీనివాసరావు, పి.చైతన్య, జి.మధుసూధనరెడ్డి పాల్గొన్నారు.



ప్రజాశక్తి-గుంటూరు

కవి కోకిల, నవయుగ కవి చక్రవర్తి గుర్రంజాషువా 128వ జయంతిని పురస్కరించుకొని స్థానిక నగరంపాలెంలోని జాషువా విగ్రహానికి జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా, మాజీ మంత్రి, వైసిపి గుంటూరు జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్ నివాళులర్పించారు. కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాల్లో జాషువా చిత్రపటానికి జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జెసి జి.రాజకుమారి, డిఆర్‌ఒ కె.చంద్రశేఖర్‌రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీ సిఇఒ మోహనరావు, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, జిల్లా వ్యవసాయాధికారి ఎన్.వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఎస్ఇ జి.బ్రహ్మయ్య, డిపిఒ కేశవరెడ్డి, డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ శ్రావణ్‌బాబు, పశుసంవర్థకశాఖ జెడి వెంకటేశ్వర్లు, సిపిఒ శేషశ్రీ, చేనేత జౌళి శాఖ ఏడీ వనజ, టూరిజం అధికారి నాయుడు పాల్గొన్నారు.







గుంటూరులో మేయర్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల నివాళులు





గుంటూరులో భీమ్ భారత్, అవగాహన సంస్థ కార్యాలయాల్లో నివాళులు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మహిళలు, ఐద్వా నాయకులు

ఐద్వా చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-తాడేపల్లి

మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై 5న నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు పోస్టర్‌ను తాడేపల్లిలోని సుందయ్యనగర్ లీలా సుందరయ్య కళావేదికపై గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐద్వా నాయకులు కె.ఉషారాణి, పి.గిరిజ మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లుపై బిజెపికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. తొమ్మిదేళ్ల తరువాత అమల్లోకి వచ్చే ఈ బిల్లు ప్రస్తుతం ఎన్నికల లబ్ధి కోసమే బిజెపి వాడుకోవడానికి ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లోక్‌సభ, రాజ్యసభ ఆమోదించిన నేపథ్యంలో వెంటనే చట్టం చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కె.విజయలక్ష్మి, ఎం.రేణుక, యు.జ్యోతి, అరుణ, కె.లక్ష్మి, వి.లక్ష్మి, కృష్ణవేణి పాల్గొన్నారు.

ఎం.ఎస్.స్వామినాథన్ మృతికి సంతాపం




ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

హరిత విప్లవ పితామహుడు, ప్రపంచ ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త, రామన్ మెగాసెసే అవార్డు గ్రహీత, పద్మవిభూషణ్ ఎం.ఎస్.స్వామినాథన్ మరణానికి ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, జనచైతన్యవేదిక అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ ఆర్.శారదా జయలక్ష్మీ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు. స్వామినాథన్ మరణంతో దేశ వ్యవసాయ రంగం పెద్ద దిక్కును కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మికుల కోసం, రైతులకు పెట్టుబడుల కోసం ప్రభుత్వంపై స్వామినాథన్ ఎంతో పోరాడారన్నారు. దేశంలో గోధుమ వరి వంగడాలను రూపకల్పన చేసి ఆహార ధాన్యాల మిగులు ఉత్పత్తికి స్వామినాథన్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్వామినాథన్ మృతి రైతులకు తీరని లోటని రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి పేర్కొన్నారు. రైతు బాంధవుడుగా రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని, ఆయన మృతికి సంతాపం తెలిపారు. స్వామినాథన్ చేసిన కమిషన్ సూచనలు అమలు చేయడమ ద్వారా ప్రభుత్వాలు ఆయనకు నివాళులర్పించాలన్నారు.









నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

చిలకలూరిపేట పురపాలక సంఘం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శుక్రవారం జరుగుతుందని గురువారం చైర్మన్ ఎస్కే రఫాని ఒక ప్రకటనలో తెలిపారు. కౌన్సిల్ సమావేశంలో 40 అజెండాలోని అంశాలను చర్చించి, ఆమోదించాల్సి ఉన్నందున ప్రతి కౌన్సిలర్ తప్పని సరిగా సమావేశానికి హాజరు కావాలని కోరారు. కౌన్సిల్ సమావేశం ఉదయం 11 గంటలకు జరుగుతుందన్నారు.



ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పూర్వ విద్యార్థుల వితరణ

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక గంగినేని కళ్యాణి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 1993-96 (ఎంపీసీ) పూర్వ విద్యార్థులు లక్ష రూపాయలు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాశాలకు పూర్వ విద్యార్థులు అండగా నిలవాలని అక్టోబర్ 12 వ తేదీన కళాశాలకు న్యాక్ టీం రానుందని , ఆరోజు పూర్వ విద్యార్థులందరూ కళాశాలకు రావాలని ,న్యాక్ టీం కు, కళాశాలకు మంచి గ్రేడ్ వచ్చేలా సూచించాలని కోరారు. 1993-96 (ఎంపీసీ) బ్యాచ్ విద్యార్థులు తీసుకున్న చొరవకు అభినందనలు తెలియజేశారు. ఇదేవిధంగా అందరూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చేదోడుగా నిలిచి కళాశాల అభివృద్ధిలో భాగం కావాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీహరిబాబు, ఐక్యూ ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ కె వి ఎస్ కోటేశ్వరరావు, ఆలుమ్ని కోఆర్డినేటర్ డి.శివఫణీంద్ర , పూర్వ విద్యార్థులు ఎం.భాస్కర్ రెడ్డి, ఎం.ఆంజనేయులు, పి .రమేష్, జె రమేష్, జి మధు మోహన్, టి శివ నాగరాజు, ఏ వెంకటరెడ్డి, టి.శ్రీనివాసరావు, పి.శ్రీనివాసరావు, కె బలభద్రా రెడ్డి పాల్గొన్నారు.



'ప్రభుత్వ భూములను కాజేస్తున్నారు'

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మండల పరిధిలోని యడవల్లి, మురికిపూడి తదితర గ్రామాల్లో నిరుపేద లైన ఎస్సిల భూములను కాజేసిన ప్రముఖ పార్టీ నాయకుల దృష్టి ప్రస్తుతం యడ్లపాడు మండలంలోని దళి తుల భూములపై పడిందని వి.సి.కె.పార్టీ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి, చిలకలూరిపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి వంజా ముత్తయ్య ఆరోపించారు. గురువారం స్థానిక ఎన్నార్టీ సెంటర్ లోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు ప్రభుత్వ భూమిని కాజేయడానికి స్థానికంగా వారికి అనుకూలంగా ఉన్న వారిని బదిలీ పై తీసు కొచ్చారని భూముల కబ్జాకు ప్రణాళిక రచించారని ఆరోపించారు. యడ్ల పాడు మండలంలో వంకాయలపాడు, తిమ్మాపురం, కొండవీడు, ఉన్నవ తదితర గ్రామాల్లో అధికార పార్టీ నాయకులు కొంత మంది బినామీ పేర్లతో సుమారు వంద ఎకరాలను కాజేసే ప్రయ త్నంలో ఉన్నారని, ఈ విషయమై ప్రభుత్వ ఉన్నతాధికారులు వెం టనే స్పందించాలని కోరారు. ఆ భూ ములను భూమి లేని నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీలకు పంపిణీ చేయాలన్నారు.

ఎక్కడి మురుగునీరక్కడే!

- పెదకొండాయపాలెంలోని ఎస్సీ కాలనీ దుస్థితి
- సైడ్ కాల్వలు లేవు .. దుర్గంధం
- దోమల బెడద
- పట్టించుకున్న వారేలేరు - కాలనీ వాసుల ఆవేదన

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని పెదకొండాయపాలెంలోని ఎస్సీ కాలనీలో మురుగునీరు పారుదల లేకపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో, కాలనీ వాసులు నానా అవస్థలు పడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో సిమెంట్ రోడ్లు నిర్మించినప్పటికీ, సైడ్ కాల్వల నిర్మాణం చేపట్టలేదని స్థానికులు చెప్పారు. సైడు కాలువలు లేక మురుగునీరు ఎక్కడికక్కడే నిలబడి దుర్గంధం వెదజల్లుతోందని వాపోతున్నారు. సైడ్ కాల్వల నిర్మాణం చేపట్టాలని పలుమార్లు ప్రజాప్రతినిధులను, సంబంధిత అధికారులను కోరినప్పటికీ పట్టించుకోలేదని అన్నారు. మురుగునీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో దోమలు విజృంభిస్తున్నాయని, రోగాల బారిన పడుతున్నామని చెబుతున్నారు. పంచాయతి అధి కారులు పారిశుధ్య పనులు చేపట్టిన దాఖలాలు లేవని, సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి క్షేత్ర స్థాయిలో సందర్శించి కాలనీవాసుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.



జాతీయ స్విమ్మింగ్ పోటీలకు 'ఎస్ఎస్ఎన్' విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ఈ నెల 9న పల్నాడు రోడ్డులోని ఎస్ఎస్ఎన్ కళాశాల స్విమ్మింగ్ పూల్ లో జరిగిన జాతీయ స్థాయి సీనియర్ పురుషులు, మహిళా స్విమ్మింగ్ సెలక్షన్స్ ట్రైల్స్ లో స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాల లో బీకాం కంప్యూటర్స్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఎస్.జగదీష్ పురుషుల విభాగంలో పాల్గొని ప్రతిభ చాటి జాతీయస్థాయి పురుషుల జట్టుకు ఎంపికయ్యాడని కళాశాల పాలకవర్గ అధ్యక్షులు కపలవాయి విజయ్ కుమార్, కళాశాల సెక్రటరీ , కరస్పాండెంట్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ నాగసరపు సుబ్బరాయ గుప్తాలు గురువారం ప్రకటనలో తెలిపారు.

పురుషుల జాతీయ స్థాయి జట్టుకు ఎంపికైన జగదీష్ అక్టోబర్ నెల 29 నుండి సెప్టెంబర్ 4 వరకు గోవా రాష్ట్రంలో జరగనున్న 37 వ జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొననున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ సోము మల్లయ్య తెలిపారు. విద్యార్థి జగదీష్ జులై నెలలో జరిగిన 8వ రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ చాటి 3 రజిత ఒక కాంస్య పథకం సాధించాడని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపిక జగదీష్ ను కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కపలవాయి విజయ్ కుమార్, సుబ్బరాయ గుప్తా లు అభినందించారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు ఇంటెన్సీ క్యాంపస్ ఇంచార్జ్ డాక్టర్ ఎంఎస్ సుధీర్, వ్యాయామ అధ్యాపకులు యక్కల మధుసూదనరావు, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు జగదీష్ కు అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయిలో ప్రతిభ చాటి కళాశాలకు పల్నాడు జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లు కపలవాయి విజయ్ కుమార్, సుబ్బరాయ గుప్తా లు పేర్కొన్నారు.



పోటీలకు ఎంపికైన జగదీష్ ను సత్కరిస్తున్న సుబ్బరాయ గుప్తా, విజయ్ కుమార్

రేబిస్ వ్యాధిని నిర్లక్ష్యం చేయొద్దు

ప్రజాశక్తి - క్రోసూరు

కుక్కలు, ఇతర పెంపుడు జంతువుల్లో ఉండే రేబిస్ వైరస్ వాటి కాటు ద్వారా మనిషి శరీరంలోకి చేరుతుందని, ఒక్కొక్కసారి రేబిస్ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలతో బయటపడటం కష్టమని పల్నాడు జిల్లా క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ రమాదేవి అన్నారు. సెప్టెంబర్ 28వ తేదీ గురువారం ప్రపంచ రేబిస్ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రేబిస్ వ్యాధి పై జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ, రేబిస్ రాకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం అన్నారు. అయితే రేబిస్ వైరస్ జంతువుల లాలాజలం ద్వారా మనుషులకు ఇతర జంతువులకు వ్యాపిస్తుందని, కుక్క కరిచిన గాటును బట్టి, స్థలాన్ని బట్టి వ్యాధి లక్షణాలు ఒక రోజు నుండి చాలా రోజుల తర్వాత గాని బయటపడే అవకాశం ఉందని చెప్పారు. సకాలంలో స్పందిస్తే ఈవ్యాధిని నియంత్రించడం సాధ్యమేనని చెప్పారు. కుక్క కాటుకు పిహెచ్‌సిలో వ్యాక్సిన్ అందుబాటులో ఉందని, పెంపుడు కుక్కలకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ పది సంవత్సరాలు సెప్టెంబర్ నెల 28వ తేదీన ప్రపంచ రేబిస్ వ్యాధి దినోత్సవాన్ని కుక్కకాటు వ్యాధికి టీకాలు కనుగొన్న శాస్త్రవేత్త డాక్టర్ లూయిస్ పాచర్ గుర్తుగా ప్రపంచ రేబిస్ నివారణ దినోత్సవం గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గాను ప్రపంచ ఆరోగ్య సంస్థలు పనిచేస్తున్నాయి అన్నారు. కుక్క కరిచినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి ఆయన వివరించారు. కుక్క కరిచిన చోట గాయం మీద పసుపు, మన్ను కొంతమంది చల్లుతుంటారని, అది మంచి పద్ధతి కాదని చెప్పారు. కుక్క కరిచిన చోట కాల్చడం యాసిడ్ పోయడం కూడా చేయ కూడదని చెప్పారు. కుక్క కరిచిన చోట తక్షణమే వేడి నీటితో శుభ్రంగా కడగాలని, టీ టీ ఇంజక్షన్ , కుక్క కాటు ఇంజక్షన్లను కచ్చితంగా వైద్య నిపుణులను సంప్రదించి వేయించు కోవాలని అన్నారు. వైద్య చికిత్స చేయించు కోవాలని సూచించారు పిల్ల లందరూ కలిసి ఆడుకునే టప్పుడు కుక్కల పై రాళ్ల రావడం లాంటివి చేయరాదని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు శివుడు, అమర జ్యోతి, స్టాఫ్ నర్స్ అంజమ్మ, ఎల్టి ప్రభాకర్ రావు, హెల్త్ అసిస్టెంట్ ఫ్రాంక్లిన్ తదితరులు పాల్గొన్నారు.



రేబిస్ వ్యాధి పై కల్పిస్తున్న వైద్యాధికారి డాక్టర్ రమాదేవి

ఎంఎస్ స్వామినాథన్ మృతి వ్యవసాయ రంగానికి తీరని లోటు

ఏపి రైతు సంఘం పల్నాడు జిల్లా కమిటీ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ ఋతి వ్యవసాయ రంగానికి తీరని లోటని ఏపీ రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి బాలకృష్ణ, ఏపూరి గోపాలరావు లు అన్నారు. గురువారం రైతు సంఘం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆహార వృద్ధిలో భారత్ స్వయం సమృద్ధి సాధించేందుకు స్వామినాథన్ చేసిన కషిని కొనియాడారు. తన పరిశోధనలతో మేలైన వరి, గోధుమ వంగడాలను సృష్టించారని అన్నారు. 1943లో బెంగాల్‌లో చోటు చేసుకున్న క్షామాన్ని చూసిన స్వామినాథన్ తన మనసు మార్చుకుని వ్యవసాయ పరిశోధనల వైపు అడుగులు వేశారన్నారు. త్రివేండ్రంలోని మహారాజా కళాశాలలో జువాలజీ నుంచి డిగ్రీ పట్టా పొందారన్నారు. వ్యవసాయరంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం నియమించిన కమిటీలో స్వామినాథన్ కీలకంగా వ్యవహరించారన్నారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేశారన్నారు. ఎమ్మెస్ స్వామినాథన్ కరువు, రైతాంగ ఆత్మ హత్యలపై దేశం నలుమూలల పర్యటించి రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం వేసిన కమిటీలో ఎమ్మెస్ స్వామినాథన్ సిఫారసులు ప్రభుత్వానికి అందజేశారని తెలిపారు. రైతులకు మద్దతు ధర చట్టబద్ధత కోసం అవిశ్రాంతంగా పోరాడన్నారు. పెట్టుబడికి ఎంత ఖర్చు అవుతుందో దానికి అదనంగా 50 శాతం ధర నిర్ణయించి మద్దతు ధర అమలు జరపాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సిఫారసులు చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పద్మశ్రీ పద్మభూషణ్, పద్మ విభూషణ్ రామన్ మెగసెసె లాంటి ఎన్నో పురస్కారాలను అవార్డులను అందుకున్న గొప్ప వ్యక్తి స్వామినాథన్ అని కొనియాడారు.

'జిపిఎస్ ను ఒప్పుకునే ప్రసక్తే లేదు'

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఆంధ్ర ప్రదేశ్ లో 13 లక్షల మంది ఉ ద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మిక, పెన్షనర్ల కు ఈ రోజు జీపీఎస్ చీకటి రోజు అని, దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకునే ప్రసక్తే లేదని,పాత పెన్షన్ పునరుద్ధరణ చేసే వరకు మా పోరాటం కొనసాగుతుందని ఎస్.టి.యు.రాష్ట్ర కార్యదర్శి పోటు శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో అన్నారు. నేడు అసెంబ్లీ లో జిపియస్ బిల్లును ఆమోదించినందుకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల కలెక్టరేట్ ల ఎదుట జీపీఎస్ బిల్లు ప్రతులను మంటల్లో కాల్చి నిరసన తెల్పామన్నారు.రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షన్లకు సంబంధించి ప్రస్తుతం ముఖ్యమంత్రి ఆనాడు తాము అధికారంలోకి వస్తే ఒక వారం లోపే సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చి, ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా, ఉద్యోగులను మోసం చేయడాన్ని తీవ్రంగా వ్య తరేకిస్తున్నామన్నారు.

సెంటిమెంట్లను పక్కనపెట్టి అవయవదానం చేయండి



అవగాహన ర్యాలీలో మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ జీవన్ ప్రదీప్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అవయవ దానానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జీవన్ ప్రదీప్ అన్నారు. ఆసుపత్రి ఆవరణలో గురువారం అవయవ దానం ఆవశ్యకత గురించి ఫార్మాసి, నర్సింగ్ విద్యార్థిని విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జీవన్ ప్రదీప్ మాట్లాడుతూ అవయవ దానాలపై అనేకమందికి అనేక రకాలుగా అనుమానులు కలుగుతున్నాయని, ప్రజల్లో అవగాహన పెరగాలని అన్నారు. ప్రజల్లో ఉన్న భయాందోళనలు, సెంటిమెంట్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. సెంటిమెంట్‌లకు కాలం చెల్లె విధంగా నిర్ణయాలు తీసుకోవాలని, అవయవదానం గురించి ప్రజల్లో చైతన్యం తీసుకుని వచ్చేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సూచించారు. జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో 5 నుండి 10 లక్షల మంది అవయవాల కోసం ఎదురు చూస్తున్నారని, వీటి కొరత తీరాలంటే అవయవదానం అవసరాన్ని అందరూ గుర్తించాలని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వ ఆసుపత్రిలో గుండె మార్పిడి శస్త్ర చికిత్సలు చేస్తున్నారు. రాబోయే రోజుల్లో లివర్ మార్పిడి శస్త్ర చికిత్సలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. లివర్ మార్పిడి శస్త్ర చికిత్సలను చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ డిఎస్ఎస్ శ్రీనివాసప్రసాద్, సివిల్ సర్జన్ ఆర్ఎంఒ డాక్టర్ సతీష్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశా సజని, అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

రేబిస్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

రేబిస్ వల్ల మరణాలూ సంభవిస్తున్నాయని, ప్రాణంతక రేబిస్ వ్యాధి సోకకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. గురువారం ఆసుపత్రిలో ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కుక్క కాటు తీవ్రంగా పరిగణంచి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సొంతంగా వైద్యం చేసుకోకుండా వైద్యుల సలహాలు పాటించాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రావణ్ బాబు మాట్లాడుతూ కుక్క కరిచిన వెంటనే వైద్యుల సలహా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులకు రేబిస్ నివారణ ఇంజెక్షన్లు చేశారు.



యువతకు వాలీబాల్ కిట్ అందజేత

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

వడ్డేశ్వరం రాధా రంగా నగర్ వాలీబాల్ యువతకు గురువారం టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదనరావు వాలీబాల్ కిట్‌లను స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం అందజేశారు. ఆయనకు క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి వడ్డేశ్వరం గ్రామ అధ్యక్షులు ఇ.బాబు, నాయకులు షేక్ నాగూర్‌వలి, వి.అబ్రహం, ఇమాంస, కె.జ్యోతి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థి కుమార్తె వివాహానికి సాయం

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

పట్టణం నిడుబ్రోలు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1991లో పదో తరగతి బ్యాచ్‌కు చెందిన షేక్ ఖలీల్ (లారీ డ్రైవర్) కుమార్తె వివాహానికి పూర్వ విద్యార్థులు



ఆర్థిక సాయం అందించారు. వివాహ ఖర్చుల కోసం రూ.40 వేలను గురువారం అందించారు. ఈ సందర్భంగా ఖలీల్ మాట్లాడుతూ గతంలో తన పెద్ద కుమార్తె వివాహానికీ సాయం చేశారని గుర్తు చేసుకుని ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో షేక్ మేమన్‌బాష, షేక్ సర్దార్, ఆలపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జగనన్న పాలవెల్లువ రైతులకు రుణాలు

ప్రజాశక్తి-గుంటూరు

జగనన్న పాలవెల్లువ కార్యక్రమం క్రింద పాలకేంద్రాలకు పాలు పోస్తున్న వారికి కో-ఆపరేటివ్ బ్యాంకులు, ఇతర బ్యాంకుల ద్వారా 600 మందికి వర్కింగ్ క్యాపిటల్ కింద రూ.30 వేల చొప్పున రుణాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుండి సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, జిల్లా రెవెన్యూ అధికారి



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, జెసి తదితరులు

కె.చంద్రశేఖర్‌రావు, జెడ్పీ సిఇఒ జె.మోహనరావు, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, జిల్లా వ్యవసాయాధికారి ఎన్.వెంకటేశ్వర్లు, పశు సంవర్ధక శాఖ జెడి వెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్ ఎస్ఈ బ్రహ్మయ్య, సిపిఒ శేషశ్రీ పాల్గొన్నారు.

ఒరిగిన విద్యుత్ స్తంభం-రాకపోకలకు అంతరాయం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్



మండలంలోని వడ్డేశ్వరంలో విద్యుత్ స్తంభం నేలకొరిగింది. గ్రామంలోని ప్రభుత్వ మద్యం దుకాణం నుండి కొలనుకొండ సచివాలయం వైపు వెళ్లే రహదారిలో విద్యుత్ స్తంభం గురువారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి నేలకొరిగింది. గంటపాటు ఏకధాటిగా కురిసిన వర్షం, గాలులకు విద్యుత్ వైర్లు తెగిపోయాయి. ముళ్ల చెట్ల కొమ్మలు దారికి అడ్డంగా విరిగి పడడతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేసి, ఒరిగిన స్తంభాన్ని తీసివేసి, వెంటనే విద్యుత్తు లైన్లు పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రారంభానికి నిర్లక్ష్యం.. మరుగుదొడ్ల దుర్వినియోగం..

ప్రజాశక్తి - మంగళగిరి

ప్రజల కోసం నిర్మించిన మరుగుదొడ్లను ప్రారంభించకుండా వదిలేయడంతో కోళ్ల నిల్వ కేంద్రాలుగా మారాయి. పట్టణంలోని దేవస్థానం సెంటర్ నుంచి మిద్దె సెంటర్ వరకు ఉన్న మెయిన్ బజార్లో మున్సిపల్ కార్పొరేషన్ మరుగుదొడ్లు లేక ప్రజలు, చిరు వ్యాపారస్తులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల మెయిన్ బజార్లో ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా స్థానికులు ఈ సమస్యను చెప్పడంతో మాంసం మార్కెట్ వెనుక మరుగుదొడ్లు నిర్మించాలని కార్పొరేషన్ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. దీంతో కార్పొరేషన్ అధికారులు మరుగుదొడ్లు నిర్మించి, వాటర్ ట్యాంక్‌తో పాటు బోరు వేసి మోటార్ బిగించారు. నెలలు గడుస్తున్నా వాటిని ప్రారంభించకపోవడం, నిర్వహణ లేకపోవడంతో ప్రజలకు అందుబాటులోకి రాలేదు. మరోవైపు వాటిని మాంసం మార్కెట్, చికెన్ స్టాల్స్ యజమానులు వాడుకుంటున్నారు. తమ కోళ్లలను నిల్వ చేసుకోవడానికి గోదాము మాదిరి చేసుకోవడంతోపాటు వారే తాళాలు వేసుకుంటున్నారు. బోరుకు బిగించిన మోటారును టూబుల సహాయంతో నీటిని మార్కెట్లో మాంసం విక్రయాలకు సమయంలో వాడుకుంటున్నారు. జీవాలను కబేళాలో కాకుండా మరుగుదొడ్ల వద్దే వధిస్తున్నారు. ఈ అంశాన్ని అధికారుల



దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.



రోడ్లను పరిశీలిస్తున్న పట్టణ పరిసరప్రాంత అభివృద్ధి సంఘం

దుర్భరంగా ఉన్న రోడ్లను బాగు చేయాలి

ప్రజాశక్తి-తెనాలి

పట్టణంలోను, గ్రామీణ ప్రాంతాలకు అనుసంధానంగా ఉన్న రోడ్లు ప్రమాదభరితంగా ఉన్నాయని, వాటికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని పట్టణ పరిసర ప్రాంత అభివృద్ధి సంఘం డిమాండ్ చేసింది. స్థానిక విఎస్సార్ కళాశాల నుంచి ఐతానగర్ రోడ్డు, విఎస్సార్ కళాశాల నుంచి సోమసుందరపాలెం వెళ్లే రోడ్డును బృందం గురువారం పరిశీలించింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు డి.శివకోటేశ్వరరావు మాట్లాడుతూ నిత్యం ప్రజాప్రతినిధులు పర్యటించే మార్గాలను సైతం పట్టించుకోవటం లేదని విమర్శించారు. ప్రమాదకరమైన రోడ్లతో వాహనాలు, వాహన చోదకులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విస్సార్ కళాశాల రోడ్డులో రక్షితనీటి పైప్‌లైన్ జంక్షన్‌పై వేసిన రేకు మూత ప్రమాదభరితంగా ఉందన్నారు. దీనిపై వాహనాలు ఎక్కితే పెను ప్రమాదం జరగుతుందన్నారు. సోమసుందరపాలె రోడ్డు గుంతల్లో ప్రమాదం జరిగితే ఏకంగా కాలువల్లో పడిపోయే ప్రమాదం ఉందన్నారు. ఎమ్మెల్యే తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం బృందం బి.వెంకటేశ్వరరావు, ఆర్ఎస్ శంకరరావు, వి.పేరిరెడ్డి, అబ్దుల్ ఆరిఫ్, అబ్రహాం లింకన్, సతీష్, సిహెచ్.శివరామకృష్ణ పాల్గొన్నారు.

నేడు హుండీ లెక్కింపు

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

పట్టణంలోని శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి, శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు శుక్రవారం ఉదయం 9 గంటలకు దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో ఉంటుందని కార్యనిర్వహణ అధికారి టి.శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన జారీ చేశారు.

జిపిఎస్‌ను తిప్పికొట్టాలి

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ ఎదుట 30న ధర్నాను జయప్రదం చేయాలని ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.బసవలింగారావు కోరారు. ఈ మేరకు సన్నాహ సమావేశం స్థానిక ఎపిటిఎఫ్ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. సిపిఎస్‌ను రద్దు చేస్తామని ఎన్నికలప్పుడు హామీనిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు మోసపూరితంగా జిపిఎస్‌ను తెచ్చిందని విమర్శించారు. దీన్ని ఉపాధ్యాయులంతా ఐక్యంగా తిప్పికొట్టాలన్నారు. సమావేశంలో ఎపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి ఖాలీద్, నాయకులు ఎం.వెంకటేశ్వరరావు, ఖుద్దుస్, వెంకటేశ్వర్లు, బద్రుద్దీన్ పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో నూతన విద్యుత్ స్తంభాలు

ప్రజాశక్తి - కాకుమాను

మండలంలోని గరికపాడు, బికె పాలెం, బండ్లవారిపాలెం గ్రామాల్లోని విద్యుత్ స్తంభాలు పాడయ్యాయి. వాటి స్థానంలో నూతన స్తంభాలను విద్యుత్ శాఖాధికారులు గురువారం వేయించారు. పనులను మండల విద్యుత్ శాఖాధికారి శ్రీనివాస్ పర్యవేక్షించారు.



భగత్‌సింగ్ ఆశయ సాధనకు పునరంకితం కావాలి

- విద్యార్థులు, యువతకు నాయకుల పిలుపు
- గుంటూరు, పల్నాడు జిల్లాల్లో జయంతి సభలు
- నరసరావుపేటలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్తదానం


ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో భగత్‌సింగ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

రక్తదానం ప్రాణ దానంతో సమానమని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మాజీ నాయకులు ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, ప్రభుత్వ విశ్రాంత వైద్యులు పామరాజు వెంకటేశ్వర్లు అన్నారు. భగత్ సింగ్ 116 వ జయంతి సందర్భంగా పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల సిఐటియు కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పల్నాడు బ్లడ్ సెంటర్ పర్యవేక్షణలో గురువారం రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరాన్ని డాక్టర్ వెంకటేశ్వర్లు, లక్ష్మీశ్వరరెడ్డి ప్రారంభించగా శిబిరానికి విద్యార్థి, యువజన సంఘాలు, ప్రజా సంఘాలు, వామపక్ష నాయకులు హాజరై రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వర్లు, లక్ష్మీశ్వరరెడ్డి మాట్లాడుతూ భగత్‌సింగ్ చిన్న వయసులోనే దేశ స్వాతంత్రం కోసం పోరాడని, భగత్ సింగ్ ఆశయల సాధన కోసం నేటి యువత కృషి చేయాలని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం నాడు బ్రిటిష్ వారిని గడగడలాడించిన భగత్‌సింగ్... తెల్లదొరలకు వ్యతిరేకంగా పోరాడి తన ప్రాణాలను ఫణంగా పెట్టిన గొప్పవీరుడన్నారు. భారతదేశానికి వచ్చిన స్వాతంత్ర్యాన్ని ఇప్పుడున్న పాలకులు బడా పెట్టుబడిదారి సంస్థలకు, పెత్తందారులకు, విదేశీ గుత్త సంస్థలకు కట్టబెడుతున్నారని, విద్యారంగాన్ని పేదలకు దూరం చేస్తూ, విద్యను కార్పొరేటీకరిస్తున్నారని విమర్శించారు. విద్యను కాషాయికీరిస్తున్నారని, చరిత్రను వక్రీకరిస్తున్నారని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించకుండా, యువతకు ఉపాధి కల్పించకుండా వారు పెడదారిన వెళ్లేందుకు ప్రభుత్వాలు కారణమవుతున్నాయని అన్నారు. యువశక్తిని ఉపయోగించుకుంటనే దేశం అభివృద్ధి సాధిస్తుందనే విషయాన్ని పాలకులు గుర్తించాలన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు సిలార్ మసూద్, ఎస్‌కె.జిలాని మాలిక్, ఆంజనేయరాజు, జె.రాజ్ కుమార్, సిద్ధు, ఎం.ఆంజనేయులు, షేక్ సుభాని, జి.రాజేష్, బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్ ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని భగత్‌సింగ్ విగ్రహానికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళి. అర్పించారు. ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు సంతోష్ ఆదిశేషు మాట్లాడుతూ విప్లవ మార్గం ద్వారా దేశానికి స్వాతంత్ర్యం సాధించాలనే విశ్వాతంతో 23 ఏళ్ల వయసులోనే భగత్‌సింగ్ పోరాడారని, ఆ క్రమంలో తన ప్రాణాలను సైతం పణంగా పెట్టారని చెప్పారు. అందరూ సమానంగా జీవించాలని భగత్‌సింగ్ కలలుగన్న సమాజం నేడు భారతదేశంలో లేదని, ప్రజలు మధ్య పాలకులు అనే విభేదాలు సృష్టిస్తూ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం పేరుతో భారతదేశంలో విదేశీ విద్యాసంస్థల ఆహ్వానించడంతోపాటు విదేశీ వస్తువుల విదేశీ చదువులను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానం విద్యార్థుల ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే విధంగా ఉందని, భగత్ సింగ్ ఆశయ బాటలో నడవడం అంటే విద్యారంగంలో ప్రమాదకర మార్పులను తిప్పికొ ట్టేందుకు పోరాడడమే అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు వందన, ఉదయ్ కిరణ్, సుష్మ, కోటేశ్వరరావు, చెన్నకేశవ, సిరి, భాగ్య, శ్యామ్ కిరణ్, బాలాజీ, ఉమాశంకర్, దుర్గాప్రసాద్, అనూష, భార్గవి, రాముడు, అజయ్ పాల్గొన్నారు

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండల కేంద్రమైన ఫిరంగిపురంలోని మార్నింగ్ స్టార్ కళాశాలలో భగత్‌సింగ్ జయంతి నిర్వహించారు. చిత్రపటానికి ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కె.పవన్ కుమార్, గర్ల్స్ కన్వీనర్ ప్రశాంతి, నాయకులు యశ్వంత్, షరీఫ్, షఫీ, ప్రతాప్, అఖిల్ పూలమాలలేసి నివాళులర్పించారు. పవన్ కుమార్ మాట్లాడుతూ భగత్‌సింగ్ ఆశయ సాధనకు విద్యార్థులు, యువత పునరంకితం కావాలన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహ దేవస్థానం వద్ద ఉన్న భగత్‌సింగ్ విగ్రహానికి ఎఐవైఎఫ్, ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. జె.నవీన్, ఎ.హనోక్ బాబు, డి.అజయ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు

భారత స్వాతంత్ర్య ఉద్యమంలో భగత్‌సింగ్ ఆద్యంతం చైతన్యపూరితమని అవగాహన సభ్యులు పేర్కొన్నారు. నిరాశ, నిస్పృహల్లో కూరుకున్న వారు భగత్‌సింగ్ చరిత్ర చదివితే సమాజం పట్ల బాధ్యతను తెలుసుకొని చైతన్యవంతులవుతారని అన్నారు. స్థానిక అరండల్‌పేటలోని అవగాహన కార్యాలయంలో భగత్‌సింగ్ జయంతిని పురస్కరించుకొని సంస్థ సభ్యులు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఏపీ లీగల్ ఫోరం కన్వీనర్ ఎ.హరి, విద్యావేత్త ఆర్.వి.సింగ రయ్య, సీనియర్ సిటిజెన్స్ నాయకులు ఆర్.వెంకటరత్నం, అంకమ్మరావు, అవగాహన కార్యదర్శి కొండాశివరామిరెడ్డి పాల్గొన్నారు.


ఫిరంగిపురంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



గుంటూరులో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలేస్తున్న అవగాహన సంస్థ సభ్యులు

సిఎంఎ ఫలితాల్లో మాస్టర్‌మైండ్స్‌కు మొదటి ర్యాంకు

ప్రజాశక్తి-గుంటూరు

ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్స్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ప్రకటించిన సిఎంఎ ఫలితాల్లో మాస్టర్ మైండ్స్ విద్యార్థులు అఖిలభారత స్థాయిలో ప్రభంజనం సృష్టించారని విద్యాసంస్థల అడ్మిన్ అడ్వైజర్ మోహన్ తెలిపారు. సిఎంఎ ఇంటర్‌లో మొదటి 20 ర్యాంకుల్లో ఆలిండియా మొదటి ర్యాంకుతోపాటు ఇతర ర్యాంకులు సాధించిన విద్యార్థులు 44 మంది ఉన్నారన్నారు. సిఎంఎ ఫైనల్ ఫలితాల్లో ప్రకటించిన మొదటి 50 ర్యాంకులలో ఆలిండియా 2వ ర్యాంకుతోపాటు ఇతర ర్యాంకులు సాధించిన విద్యార్థులు 23 మంది ఉన్నారని తెలిపారు. సిఎంఎ ఇంటర్, ఫైనల్స్ ఫలితాల్లో మొదటి 10 ర్యాంకులలో 12 ర్యాంకులు కైవసం చేసుకున్న ఏకైక విద్యాసంస్థ మాస్టర్‌మైండ్స్ అన్నారు. మొదటి ర్యాంకు రావటంతో మాస్టర్‌మైండ్స్‌కు 52వ సారి అని తెలిపారు.

ర్యాంకర్‌ను అభినందిస్తున్న మోహన్



బండి తీయాలంటే పెనాల్టీల భయం

- రవాణా కార్మికులపై ప్రభుత్వాల భారాలు
- జిల్లా వ్యాప్తంగా జీపుజాతా పర్యటనలో నాయకుల విమర్శ
- జీవో 21 రద్దు, సంక్షేమ బోర్డు ఏర్పాటుకు డిమాండ్
- సమస్యల పరిష్కారం కోసం 6న విజయవాడలో మహాధర్నా


పెదనందిపాడులో మాట్లాడుతున్న ఎన్.శివాజి

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా విలేకర్లు

రవాణా రంగ కార్మికులకు ప్రమాదకరమైన జీవో 21ను రద్దు చేయాలని, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, భారీగా పెంచిన ఫీజులు పెనాల్టీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా జీపుజాతా పర్యటించింది. ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్), గుంటూరు జిల్లా ఆటో డ్రైవర్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రాజధాని ప్రాంతం తుళ్లూరులో గురువారం ప్రారంభమైన జాతా తాడికొండ, మేడికొండూరు, ఫిరంగిపురం, ప్రత్తిపాడు, పెదనందిపాడు, కాకుమాను పొన్నూరు, చేబ్రోలు, వట్టిచెరుకూరు మండలాల్లో కొనసాగింది. ఆయా ప్రాంతాల్లోని ఆటో డ్రైవర్లు, రవాణా కార్మికులను కలుస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.శివాజీ, అధ్యక్షులు బి.లక్ష్మణరావు, కోశాధికారి జి.శంకర్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత రవాణా రంగాన్ని ఆదాయ వనరుగా భావించి తీవ్రమైన భారాలు మోపుతోందన్నారు. ఈ పదేళ్ల కాలంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు రెట్టింపయ్యాయని చెప్పారు. మోటార్ వాహన చట్ట సవరణ చేసి రాష్ట్ర ప్రభుత్వం జీవో 21 తీసుకురావడం ద్వారా చిన్నచిన్న పొరపాట్లకూ తీవ్రమైన శిక్షలు విధించడం, 304ఎ వంటి ప్రమాదకరమైన సెక్షన్లు కట్టడం, జైలుకు పంపించడం వంటి చర్యలు చేపడుతున్నారని విమర్శించారు. రోడ్ టాక్స్, గ్రీన్ టాక్స్ పేరుతో పన్నులు వసూలు చేస్తున్నా రాష్ట్రంలో ఏ ఒక్క రోడ్డునూ సరిగా వేయలేదని, రోడ్లు సరిగా లేక ప్రమాదాలు జరగడంతో పాటు, వాహనాలు తీవ్ర స్థాయిలో మరమ్మతులకు గురవుతున్నాయని, వాహనాలు నడపడం కష్ట సాధ్యమవుతోందని ఆవేదన వెలిబుచ్చారు. మరోపక్క ఫీజులు పెనాల్టీలు పెంచడంతోపాటు, స్పేర్ పార్ట్ల ధరలు పెంచి భారాలు మోపుతున్నారన్నారు. ఈ-చలానాల పేరుతో, జీవో 21 అమలు ద్వారా భారీగా కేసులు రాస్తూ, వాహనాలు రోడ్లపై నడపలేని దుస్థితికి ప్రభుత్వాలు తెస్తున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వం ఒకపక్క ఉద్యోగాలు కల్పించకుండా మరోపక్క స్వయం ఉపాధి పొందుతూ, ప్రైవేటు ఫైనాన్స్ దగ్గర అప్పులు తీసుకొని కుటుంబాలను పోషించుకుంటున్న రవాణా కార్మికులపై భారాలు మోపడం సరికాదన్నారు. ఈ భారాలను కార్మికులు పోరాటాల ద్వారా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ అంశాలపై 6వ తేదీన విజయవాడ అలంకార్ సెంటర్లో జరిగే మహాధర్నాకు కార్మికులు తరలిరావాలని పిలుపునిచ్చారు.